www.nagaranijam.com PRGI/RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

NN TV TELANGANA నగర నిజం

| సంపుటి : 14 | సంచిక : 38 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 1, శుక్రవారం,మే 2026 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|
| Volume : 14 | Issue : 38 | Rangareddy | Editor : Yela Purushotham | 1,Friday,May,2026 | Pages : 4+ | Price : 3/- |

Published From Rangareddy, Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## పదవ తరగతి ఫలితాల్లో దిల్‌సుఖ్‌నగర్

# శ్రీ చైతన్య విద్యార్థుల ప్రభంజనం






దిల్‌సుఖ్‌నగర్, 30, ఏప్రిల్,(నగరనిజం) : పదవ తరగతి ఫలితాల్లో దిల్‌సుఖ్‌నగర్‌లోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి ఘన విజయం సాధించారు. ఈ ఫలితాలతో పాఠశాల ప్రతిష్ట మరింత పెరిగింది.ఈ బ్రాంచ్‌కు చెందిన విద్యార్థి విజయా ఆనంద్ 600లో 594 మార్కులు సాధించి జిల్లా ప్రథమ స్థానాన్ని దక్కించుకోగా, మధురత్న 600లో 591 మార్కులు సాధించి ప్రతిభ చాటింది. పాఠశాల విద్యార్థుల్లో అధిక సంఖ్యలో 575 పైగా మార్కులు సాధించడం విశేషంగా నిలిచింది.ఈ సందర్భంగా నిర్వహించిన అభినందన సభలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎజీఎం ఎం. వెంకటరెడ్డి, ఆర్ఐ ఆర్. రవీందర్ రెడ్డి విద్యార్థులను అభినందించారు. మా విద్యార్థులకు సాటి ఎవరూ లేరని, వారు పోటీ ప్రపంచంలో ముందంజలో ఉన్నారని పేర్కొన్నారు.పాఠశాల ప్రిన్సిపాల్ జి.ప్రవీణ్ మాట్లాడుతూ.. విద్యార్థుల దీక్ష, పట్టుదల, క్రమశిక్షణతో పాటు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల బోధన, తల్లిదండ్రుల సహకారం వల్లే ఈ విజయం సాధ్యమైందని తెలిపారు. కోఆర్డినేటర్ ఎస్. జితేందర్, డీన్ కె. సునీల్ విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఏవో మల్లేష్, ఐపీఎల్ ఇంచార్జ్ పద్మజ, సి బ్యాచ్ ఇంచార్జ్ ప్రణీత, టెన్త్ క్లాస్ ఇంచార్జ్ శివకుమారి, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

## ఎరువుల సమతుల్య వినియోగంపై

# కిసాన్ గోష్టి నిర్వహణ





సంగారెడ్డి, 30 ఏప్రిల్ (నగర నిజం) : తెలంగాణలోని సంగారెడ్డి జిల్లాలో ఎరువుల సమతుల్య వినియోగంపై అవగాహన కల్పించే ఉద్దేశంతో ఐసీఏఆర్–సెంట్రల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఫర్ డ్రైలాండ్ అగ్రికల్చర్, హైదరాబాద్ సంస్థ, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం సహకారంతో "మేరా గావ్ మేరా గౌరవ్" కార్యక్రమం కింద కిసాన్ గోష్టి నిర్వహించారు.కొండాపూర్ మండలం హరిదాస్‌పూర్ గ్రామంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తల బృందం రైతులకు పలు కీలక అంశాలపై అవగాహన కల్పించింది. ప్రధాన శాస్త్రవేత్తలు డాక్టర్ జి. ప్రతిభ, డాక్టర్ కె. రవిశంకర్, డాక్టర్ వి. గిరిజవేణి ఉత్తమ యాజమాన్య పద్ధతులు, పంటల వైవిధ్యం, పంట మార్పిడి, పచ్చి ఎరువుల వినియోగం, నీటి సంరక్షణ, ఎరువుల సమతుల్య వినియోగం వంటి అంశాలను వివరించారు.అదనంగా మట్టి పరీక్షల ప్రాముఖ్యత, రసాయన ఎరువులకు ప్రత్యామ్నాయాలు, మట్టి ఆరోగ్య కార్డు వినియోగం, పంట అవశేషాల పునర్వినియోగం, సేంద్రియ పద్ధతులపై కూడా వివరించారు. మొత్తం 42 మంది రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొనగా, వారిలో ఒక మహిళా రైతు కూడా ఉండటం విశేషం.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టి. నిర్మల జగరెడ్డి (టిజిఐఐసి చైర్‌పర్సన్), వై. ప్రభు (ఆత్మా చైర్మన్), కె. శివ ప్రసాద్ (జెడిఎ, సంగారెడ్డి), డాక్టర్ డి. వైద్యనాథ్ (ఎడిఎ, ఎస్ఆర్డి), పి. గణేష్ (ఎంఎఓ, కొండాపూర్), సిహెచ్. రవి (ఎఇఓ) హాజరై, నేల ఆరోగ్యాన్ని కాపాడుతూ దిగుబడులను పెంచడానికి ఎరువుల వినియోగాన్ని తగ్గించడం, సమీకృత పోషక నిర్వహణపై దృష్టి పెట్టాలని సూచించారు.కార్యక్రమం అనంతరం శాస్త్రవేత్తల బృందం సంగారెడ్డి జిల్లా కలెక్టర్‌ను కలిసి జిల్లాలో ఎరువుల అధిక వినియోగాన్ని తగ్గించేందుకు చేపట్టనున్న కార్యక్రమాలపై వివరించింది. ఈ కార్యక్రమానికి కలెక్టర్ మద్దతు తెలియజేస్తూ అధికారుల సహకారంతో విజయవంతంగా అమలు చేయాలని సూచించారు.





## శ్రీ చైతన్య పాఠశాలల విద్యార్థుల మార్కుల మోత విద్యార్థులను అభినందించిన

# శ్రీ చైతన్య ఏజిఎం వెంకటే, ప్రిన్సిపల్ బాలరాజ్





మొయినాబాద్, ఏప్రిల్ 30 (నగర నిజం): పది ఫలితాలలో శ్రీ చైతన్య పాఠశాల విజయంలో ప్రతిభంబించిందని ఆ పాఠశాల ఏజీఎం వెంకట్ ప్రిన్సిపల్ బాలరాజ్ లు పేర్కొన్నారు పదవ తరగతి ఫలితాలలో శ్రీ చైతన్య పాఠశాల వరుసగా నాలుగు సంవత్సరాల నుంచి మండలంలోని టాపర్గా నిలుస్తుందని వారు అన్నారు 2025 26 మండల టాపర్గా శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థిలు మరియం బేగం. మోర దీపాక్ష లు 600 గాను 577మార్కులు సాధించిమండలంలోని అత్యధిక స్థానంలో నిలిచి పాఠశాలకు ఎంతో పేరు ప్రఖ్యాతలు సంపాదించారని అన్నారు అదేవిధంగా పాఠశాలలో 10 ఫలితాలలో సందీప్ రెడ్డి 569 సాయి ప్రణీ, 569 గోపీచంద్ 569 ధరణి ప్రియ 568 శ్రీవల్లి 564 ఇలా 500 పైగా మార్కులు సాధించిన 26 మంది విద్యార్థులతో మొయినాబాద్ మండలంలోని శ్రీ చైతన్య పాఠశాల తనదైన రీతిలో విద్యార్థులు ప్రతిభ ఘనపరుస్తూ అటు తల్లిదండ్రులకు ఇటు పాఠశాల యజమాన్యానికి మంచి పేరు సాధించడం ఎంత గర్వకారణంగా ఉందని వారు పేర్కొన్నారు విద్యార్థుల అభివృద్ధి లక్ష్యంగా నాణ్యమైన విద్యనందిస్తూ విజ్ఞానంతో పాటు అన్ని రంగాలలో రాణిస్తున్న శ్రీ చైతన్య పాఠశాల మొయినాబాద్ మండలంలో ఎంతో మంచి పేరు ప్రఖ్యాతలతో విద్యార్థులను విద్యావంతులుగా తీర్చిదిద్దడంలో కృషి చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు 10 ఫలితాలు శ్రీ చైతన్య పాఠశాలకు ఆదర్శమని అన్నారు.

## అంగడిపేట హనుమాన్ దేవాలయానికి విరాళం

# అందజేసిన కౌన్సిలర్ అత్తెల్లి శ్రీనివాస్

**ఘనంగా నవగ్రహ విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు**





గజ్వేల్ ప్రజ్ఞాపూర్, ఏప్రిల్ ,30,(నగర నిజం): గజ్వేల్ పట్టణం లోని అంగడిపేట హనుమాన్ దేవాలయంలో మరకత లింగేశ్వర సహిత శివ పంచాయతన నవగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు కన్నుల పండుగగా నిర్వహిస్తున్నారు.విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలకు దాతలు విరాళాలు అందజేస్తున్నారు. గురువారం హనుమాన్ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి 25వేల రూపాయల విరాళం అందజేసిన 20వ వార్డు కౌన్సిలర్ అత్తెల్లి శ్రీనివాస్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరికీ హనుమాన్ స్వామి అనుగ్రహం ఉండాలని అంగడిపేట్ హనుమాన్ దేవాలయం పునరుద్ధరణలో భాగస్వామ్యం కావడం తన అదృష్టమని, అన్నారు.ప్రతి ఒక్కరు దైవభక్తి సేవా భావం కలిగి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కృష్ణశర్మ, మోహన్ శర్మ, నాయకులు గుడాల దామోదర్, దుబకుంట లక్ష్మణ్, కైలాస ప్రభాకర్, శ్రీనివాస్, బెజగామరాజు, విజయ్, దూబకుంట ప్రభాకర్, గాలయ్య, కైలాస ప్రశాంత్, బైరి రవి,నర్సింలు, సూరజ్, లింగోజీ, హనుమాన్ ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా అంగడిపేట హనుమాన్ దేవాలయంలో

# మరకత లింగేశ్వర విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు

**శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి స్వామి ప్రవచనం**







గజ్వేల్ ప్రజ్ఞాపూర్, ఏప్రిల్ ,30,(నగర నిజం): గజ్వేల్ పట్టణంలోని ప్రసిద్ధిగాంచిన అంగడిపేట హనుమాన్ దేవాలయ ప్రాంగణంలో భక్తుల సహకారంతో నూతనంగా మరకత లింగేశ్వర శివ పంచాయతన సహిత నవగ్రహ, యంత్ర ప్రతిష్ట, విగ్రహ ప్రతిష్ట మహోత్సవము గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు,వేద స్వస్తి, అవాహిత దేవతాపూజ,హోమం,నిర్వహించారు.శ్రీ శ్రీ శ్రీ మాధవనంద సరస్వతి స్వామి భక్తులకు ఆశీర్వచనాలు అందజేశారు.ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు మహా అన్నప్రసాదం అందజేశారు.ఈ సందర్భంగా ఆలయ పురోహితులు విఠల మురళి మోహన్ శర్మ మాట్లాడుతూ మే1వ తేదీన శుక్రవారం సాయంత్రం శ్రీ సీతారామ,పార్వతి పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం నిర్వహించడం జరుగుతుంది అన్నారు. కావున ఎక్కువ సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు,ఈ కార్యక్రమంలో కృష్ణ శర్మ,మోహన్ శర్మ,నాయకులు గుడాల దామోదర్, దుబకుంట లక్ష్మణ్,కైలాస శ్రీనివాస్, బెజుగామ రాజు,విజయ్,హరి,ప్రభాకర్,శ్రీహరి,కాపర్తి వైకుంఠం, కైలాస ప్రశాంత్, షేర్ల నర్సింలు, బైరి రవి,సూరజ్,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్ల పెళ్ళికి మదనపల్లి సర్పంచ్ కృష్ణమోని మౌనిక ఆంజనేయులు చేయూత

**మదనపల్లి లో స్వాతి అనే బాలిక పెళ్లికి 21000 ఆర్థిక సాయం అందజేసిన సర్పంచ్ మౌనిక ఆంజనేయులు**

**సర్పంచిగా విజయం సాధించాక ఇప్పటివరకు నలుగురు ఆడపిల్లల పెళ్లిళ్లకు ఆర్థిక సాయం అందజేసిన సర్పంచ్**

**మదనపల్లి సర్పంచ్ కృష్ణమోని మౌనిక ఆంజనేయులు పై సర్వత్రా ప్రశంసల జల్లు**



రాజేంద్రనగర్, ఏప్రిల్ 30(నగరనిజం ప్రతినిధి)రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ మండలంలో సర్పంచులు కొనసాగిస్తున్న సేవా కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి నేతలు పోటీ పడుతున్నారు. ప్రధానంగా శంషాబాద్ మండలం లోని మదనపల్లి గ్రామ సర్పంచ్ కృష్ణమోని మౌనిక ఆంజనేయులు ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు నిరుపేద ఆడపిల్లల పెళ్లిళ్లకు ఆపన్న హస్తమందిస్తూ అందరి చేత ప్రశంసలు అందుకుంటున్నారు. సర్పంచ్ గా విజయం సాధించి ఐదు నెలలు కూడా గడవకముందే గ్రామానికి చెందిన నలుగురు ఆడపిల్లల పెళ్లిళ్లకు ఆర్థిక సాయం అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని మదనపల్లి గ్రామానికి చెందిన కృష్ణమోని మౌనిక ఆంజనేయులు ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో గ్రామ సర్పంచ్ గా ఘన విజయం సాధించారు. అయితే సర్పంచ్ గా అవకాశం ఇస్తే గ్రామ అభివృద్ధి తో పాటు నిరుపేద ఆడపిల్లల పెళ్లిళ్లకు తమ వంతు సాయంగా 21000 ఆర్థిక సాయం అందజేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీకి కట్టుబడి సర్పంచ్ గా గెల్పొందిన మరుక్షణమే ఆడపిల్లల పెళ్లిళ్లకు చేయూతనందిస్తున్నారు కృష్ణమోని మౌనిక ఆంజనేయులు. ఇప్పటివరకు ముగ్గురు ఆడపిల్లల పెళ్లిళ్లకు ఆర్థిక సాయం అందజేసిన సర్పంచ్.... తాజాగా గురువారం నాడు మరో యువతి వివాహానికి ఆర్థిక సాయం అందజేసి మాట నిలబెట్టుకున్నారు. మదనపల్లి గ్రామానికి చెందిన అనగాని ఇందిరమ్మ యాదయ్య దంపతుల కూతురు స్వాతి వివాహం శుక్రవారం నాడు జరగనుంది. ఈ నేపథ్యంలో సర్పంచ్ కృష్ణమోని మౌనిక ఆంజనేయులు గురువారం నాడు పెళ్లికూతురు స్వాతి ఇంటికి వెళ్లి 21000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ మేరకు 21000 తో పెళ్లికి కావాల్సిన కానుకలు కొని ఇచ్చారు. స్వాతి పెళ్లి తో కలిపి ఇప్పటివరకు గ్రామంలో నలుగురు ఆడపిల్లల పెళ్లిళ్లకు ఆర్థిక సాయం చేయడం జరిగిందని మదనపల్లి సర్పంచ్ కృష్ణమోని మౌనిక ఆంజనేయులు వెల్లడించారు. ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఆడపిల్లల పెళ్లిళ్లకు ఆర్థిక సాయం చేసి ఆదుకోవడం ఎంతో సంతోషంగా ఉందని వారు అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో కూడా ఇదేవిధంగా ఆడపిల్లల పెళ్లిళ్లకు తమ వంతు సాయం కొనసాగిస్తామని మౌనిక ఆంజనేయులు తెలిపారు.

# నగర నిజం తెలుగు దినపత్రిక కథనానికి స్పందన

**వనపర్తి బంగారు దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు ముమ్మరం**

**ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు**

**జిల్లా ఇన్చార్జి లీగల్ మీటాలాజి అధికారి జి, రవీందర్**



డబ్బులు ఊరికే రావు

బంగారం కొనుగోలులో జాగ్రత్తలు తప్పనిసరి





వనపర్తి, ఏప్రిల్ 30 (నగర నిజం) : నగర నిజం తెలుగు దినపత్రికలో వెలువడిన కథనానికి స్పందనగా వనపర్తి జిల్లాలో తూనికల కొలతల శాఖ అధికారులు బంగారు దుకాణాలపై విస్తృత స్థాయిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. వినియోగదారుల హక్కుల పరిరక్షణ లక్ష్యంగా ఈ తనిఖీలు చేపట్టడం ప్రాధాన్యత సంతరించుకుంది. జిల్లా ఇన్చార్జి లీగల్ మిటాలజీ అధికారి జి రవీందర్ ఆధ్వర్యంలో పట్టణంలోని పలు ప్రముఖ బంగారు షాపులను లక్ష్యంగా చేసుకుని తనిఖీలు కొనసాగించారు. ఈ సందర్భంగా దుకాణాల్లో వినియోగిస్తున్న తూనికలు, ఎలక్ట్రానిక్ బరువు యంత్రాలు, ప్రమాణీకరణ సర్టిఫికెట్లు, ముద్రలు వంటి అంశాలను అధికారులు సవివరంగా పరిశీలించారు. ప్రతి బంగారు ఆభరణం అమ్మకంలో వినియోగదారులకు సరైన బరువు అందుతోందా లేదా అనే దానిపై ప్రత్యేక దృష్టి సారించారు. తూనికల పరికరాలు ప్రభుత్వ ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయా లేదా, వాటికి చెల్లుబాటు అయ్యే ధృవీకరణ ముద్రలు ఉన్నాయా అనే అంశాలను తనిఖీ చేశారు. కొన్ని దుకాణాల్లో చిన్నపాటి లోపాలు గుర్తించిన అధికారులు వెంటనే సరిదిద్దాలని సూచనలు ఇచ్చారు. అలాగే, బంగారు ఆభరణాల విక్రయంలో పారదర్శకత పాటించాలనే దిశగా బిల్లు వివరాలు స్పష్టంగా ఇవ్వాలని వ్యాపారులకు ఆదేశాలు జారీ చేశారు. వినియోగదారులకు బరువు, ధర, శుద్ధత వివరాలు స్పష్టంగా తెలియజేయాలని సూచించారు. అదేవిధంగా 3 వైన్ షాపులో తనిఖీలు చేపట్టిన 1 వైన్ షాప్ కు జరిమానా విధించడం జరిగింది ఎవరైనా ఎమ్మార్పీ రేట్ల కంటే ఎక్కువ ధరల విక్రయిస్తే కఠినమైన చర్యలు తప్పవు అని ఆయన సందర్భంగా అధికారి జి రవీందర్ మాట్లాడుతూ, వినియోగదారులను మోసం చేసే ప్రయత్నాలు ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన దుకాణాలపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అవసరమైతే కేసులు నమోదు చేసి జరిమానాలు విధిస్తామని తెలిపారు. వినియోగదారులు బంగారు ఆభరణాలు కొనుగోలు చేసే సమయంలో తూనికలను తప్పనిసరిగా తనిఖీ చేయాలని, అనుమానాలు ఉంటే సంబంధిత శాఖకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఇలాంటి ఆకస్మిక తనిఖీలు భవిష్యత్తులో కూడా తరచూ నిర్వహిస్తామని అధికారులు వెల్లడించారు. ఈ చర్యలతో బంగారు వ్యాపారాల్లో పారదర్శకత పెరుగుతుందని, వినియోగదారుల విశ్వాసం మరింత బలపడుతుందని పేర్కొన్నారు.




## నేడు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం శిల్పారామంలో

# మెగా జాబ్ మేళాలో సుమారు 100 ఐ టి. నాన్ ఐ.టి.,ఫార్మా ,ఇతర కంపెనీల ద్వారా యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు

**ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా యువత మెగా జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోండి**

**అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యా నాయక్**

**ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొననున్న**

**రాష్ట్ర ఐ.టి, పరిశ్రమల శాఖా మంత్రి శ్రీధర్ బాబు,**

**రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక, సాంస్కృతిక శాఖా మంత్రి జూపల్లి కృష్ణా రావు,**

**రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, డైరీ అభివృద్ధి, యువజన,క్రీడల శాఖా మంత్రి వాకిటి శ్రీహరి.**




వనపర్తి జిల్లా నగర నిజం ఏప్రిల్ 30(ప్రతినిధి ఎర్రమన్న బాలరాజు)ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా రాష్ట్ర యువజన, క్రీడల శాఖ,పరిశ్రమలు,ఐ.టి.మంత్రిత్వశాఖల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం లో మొట్ట మొదటి సారిగా మెగా జాబ్ మేళాను మే 1 న నేడు మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో శిల్పారామంలో నిర్వహిస్తున్నట్లు అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ నేడొక ప్రకటనలో తెలిపారు. మే 1న నిర్వహించబోయే జాబ్ మేళా, తెలంగాణలోనే తొలి మెగా జాబ్ మేళా అని తెలిపారు.మెగా జాబ్ మేళాలో సుమారు 100 ఐ టి., నాన్ ఐ.టి.,ఫార్మా ,ఇతర కంపెనీలు పాల్గొని విద్య,అర్హతలు ననుసరించి ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పిస్తారని, నేడే సాయంత్రం ఎంపికైన అభ్యర్థులకు నియామక ఆఫర్ లెటర్ లు అంద చేస్తారని తెలిపారు10 వ తరగతి పెయిల్ అయిన విద్యార్థుల నుండి బి.టెక్.,ఫార్మా,ఇంటర్,డిగ్రీ,పి.జి.చదివిన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా యువత మెగా జాబ్ మేళా లో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇందులో 37 స్థానిక కంపెనీలు పాల్గొంటాయని తెలిపారు.అభ్యర్థులు క్యూఆర్ కోడ్ ద్వారా మొబైల్ నుండి రిజిస్ట్రేషన్ చేసుకొని నేరుగా పాల్గొన వచ్చని తెలిపారు.శిల్పారామంలో 30 రిజిస్ట్రేషన్ డెస్క్ లు ఏర్పాటు చేస్తున్నట్లు,రిజిస్ట్రేషన్ డెస్క్ ద్వారా కూడా రిజిస్ట్రేషన్ చేసుకొని అభ్యర్థులు వారి విద్యా అర్హతలు బట్టి ఏర్పాటు చేసిన 100 కంపెనీల లో స్టాల్ లలో వారికి ఇష్టమైన కంపెనీ లో ఇంటర్వ్యూ కు హాజరు కావచ్చని తెలిపారు. కంపెనీలు స్టాల్ నెంబర్ లు కేటాయించి వాటి వివరాలు ఫ్లెక్సీ ల ద్వారా ప్రదర్శించటం జరుగుతుందని తెలిపారుఎంపికైన అభ్యర్థులకు అదే రోజున నియామక ఆఫర్ లెటర్ అందచేయడం జరుగుతుందని తెలిపారు.

# శ్రీ రాధాకృష్ణ ఇండస్ట్రీస్ రైస్ మిల్లును ప్రారంభించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



వనపర్తి జిల్లా నగర నిజం ఏప్రిల్ 30 పెబ్బేరు మండలం కేంద్రం లో నూతనంగా నిర్మించిన శ్రీ రాధాకృష్ణ ఇండస్ట్రీస్ కంచిరావు పల్లి గ్రామ పరిధిలో గురువారంనాడు ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డి ప్రారంభించారు,ఈ కార్యక్రమంలో పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, డీసీసీ ఉప అధ్యక్షులు టి.సాయి చరణ్, శ్రీరంగపురం వహీద్, రెడ్డి,ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అతివేగం బలి.. కారు అదుపుతప్పి మేస్త్రి మృతి



రాయికల్ ఏప్రిల్ 30 (నగర నిజం) జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలో విషాద ఘటన చోటుచేసుకుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రకాశం జిల్లా కొండేపి గ్రామానికి చెందిన చాపల్లి రాంబాబు (31), ప్రస్తుతం కుమ్మరుపల్లి గ్రామంలో నివాసముంటూ మేస్త్రి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. భార్య, ఇద్దరు పిల్లలతో కలిసి వలస వచ్చి రాయికల్ మండలంలో ఉంటున్నాడు.తేదీ 30-04-2026 ఉదయం సుమారు 6:30 గంటలకు కూలీలను తీసుకురావడానికి ఒంటరిగా కారులో జగిత్యాల వైపు వెళ్తుండగా, మార్గమధ్యలో కుమ్మరుపల్లి శివారులో తాను నడుపుతున్న మారుతి సుజుకి సియాజ్ కారు (నంబర్: ూా 09 జు+ 7468)ను అతివేగంగా, అజాగ్రత్తగా నడపడంతో అదుపుతప్పి రోడ్డుకు ఎడమ వైపున ఉన్న పొదలలోని చెట్లను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారు నుజ్జునుజ్జు కాగా, రాంబాబుకు తల వెనుక భాగంలో తీవ్ర గాయమై అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు.మృతుడి భార్య చాపల్లి నాగమణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ సైఫుద్దీన్ వెల్లడించారు.

నగరనిజం

1 శుక్రవారం,మే,2026

# పెద్ద షాపూర్‌లో ఎస్ఎస్సీ ఫలితాల్లో

## సత్తా చాటిన విద్యార్థులకు సర్పంచ్ అభినందన

**విద్యార్థులను ఘనంగా సన్మానించిన సర్పంచ్ దేవులపల్లి సునీత సత్యనారాయణ గౌడ్**

**ప్రభుత్వ పాఠశాల తో పాటు మరో రెండు ప్రైవేట్ పాఠశాలల్లో సత్తా చాటిన 14 మంది విద్యార్థులు**





రాజేంద్రనగర్, ఏప్రిల్ 30(నగరనిజం ప్రతినిధి): పదో తరగతి పరీక్షల్లో సత్తా చాటిన రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని పెద్ద షాపూర్ విద్యార్థులకు స్థానిక సర్పంచ్ దేవులపల్లి సునీత సత్యనారాయణ గౌడ్ ఘనంగా సన్మానం నిర్వహించారు. పెద్ద షాపూర్ లోని ప్రభుత్వ జిల్లా పరిషత్ హైస్కూల్ తో పాటు సర్దార్ వల్లభాయ్ పటేల్ హై స్కూల్, బ్రిలియంట్ అడోనాయి ప్రైవేట్ పాఠశాలల్లో చదివిన 14 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో ఫస్ట్ క్లాస్ లో ఉత్తీర్ణత సాధించి సత్తా చాటారు. ప్రథమంగా బ్రిలియంట్ అదునాయి ప్రైవేట్ స్కూల్ కు చెందిన జిల్లా చైతన్య 583 మార్కులతో సత్తా చాటగా జి. వర్షా రెడ్డి 577 మార్కులు, రక్షిత 550 మార్కులు,జిల్లా లిపిక 545 మార్కులు, జి.శ్రీనిత్య 529 మార్కులు సాధించి సత్తా చాటారు. ఇకసర్దార్ వల్లభాయ్ పటేల్ స్కూల్ కు చెందిన త్రిషిక్ సిద్ధార్థ్ గౌడ్ 572 మార్కులు (స్కూల్ టాపర్), దాసరి సాయి హర్ష 545 మార్కులు, కుక్కల రవితేజ 542, బొర్రా భరత్ కుమార్ 540, కర్రే ఆర్యన్ తేజ 538 మార్కులతో సత్తా చాటారు.

**జెడ్పీహెచ్.ఎస్ స్కూల్లో సత్తా చాటిన విద్యార్థులు**

ఇదిలా ఉండగా పెద్ద షాపూర్ లోని జిల్లా పరిషత్ హైస్కూల్లో చదువుతున్న పలువురు విద్యార్థులు సైతం పదో తరగతి ఫలితాల్లో సత్తా చాటారు. గోలు కుమార్ 535 మార్కులతో స్కూల్ టాపర్ గా నిలువగా అదే స్కూల్లో చదువుతున్న దీక్షిత 501, నవ్యశ్రీ 494, వైష్ణవి 472 మార్కులు సాధించి కాలర్ ఎగరేశారు. ఈ నేపథ్యంలో జిల్లా పరిషత్ హై స్కూల్ తో పాటు మరో రెండు ప్రైవేటు పాఠశాలల్లో పదో తరగతి ఫలితాల్లో సత్తా చాటిన 14 మంది విద్యార్థులను స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ దేవులపల్లి సునీత సత్యనారాయణ గౌడ్ అభినందించారు. పదో తరగతి ఫలితాల్లో సత్తా చాటి గ్రామం పేరు నిలబెట్టారని అభినందిస్తూ వారికి ఘనంగా సన్మానం నిర్వహించారు. పదో తరగతి ఫలితాల్లో సత్తా చాటిన విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సర్పంచ్ దేవులపల్లి సునీత సత్యనారాయణ గౌడ్ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ నందు ముదిరాజ్, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు జిల్లా అంబికా శ్రీనివాస్, కేశంపేట నవీన్, కృష్ణవేణి కిషోర్ గౌడ్, కొమ్ము గళ్ళ ఆనంద్, కేశంపేట్ చంద్రకాంత్ యాదవ్, బాలు గౌడ్, పరమేశ్వరి పవన్, శాంతమ్మ యాదయ్య, మల్లేష్, సీనియర్ నాయకులు బొద్దం కపిల్ దేవ్, జిల్లా విశాల్ ముదిరాజ్, మహమ్మద్ గౌస్ పాషా, జిల్లా రామకృష్ణ, కుక్కల నరసింహ, నాగం గిరి, జిల్లా మోహన్ సాయి, నాగం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# చలానాలు కాదు... ట్రాఫిక్ సమస్యపై దృష్టి పెట్టండి

**శంషాబాద్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రమోద్ కుమార్ కు బీజేపీ నేతల విజ్ఞప్తి**

**బీజేవైఎం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు చేవెళ్ల మహేందర్ ఆధ్వర్యంలో సీఐ ప్రమోద్ కుమార్ ను కలిసిన కమలనాథులు**

**ట్రాఫిక్ సమస్యల పై సీఐతో చర్చించిన బీజేపీ నేతల బృందం**




రాజేంద్రనగర్, ఏప్రిల్ 30(నగరనిజం ప్రతినిధి) : గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ పరిధిలోని శంషాబాద్ లో ట్రాఫిక్ పోలీసులు కేవలం చలానాలపై దృష్టి పెట్టకుండా ట్రాఫిక్ సమస్యల పరిష్కారపై దృష్టి పెట్టాలని భారతీయ జనతా పార్టీ నేతల బృందం పోలీసులకు విజ్ఞప్తి చేసింది. ట్రాఫిక్ పోలీసులు కేవలంపై ట్రాఫిక్ చలానాలపై దృష్టి పెడుతూ ట్రాఫిక్ సమస్యలను పట్టించుకోవడంలేదని బీజేపీ నేతల బృందం వాపోయింది. శంషాబాద్ లో ట్రాఫిక్ సమస్యలు తలనొప్పిగా మారుతున్న నేపథ్యంలో గురువారం నాడు బీజేవైఎం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు చేవెళ్ల మహేందర్ ఆధ్వర్యంలో బీజేపీ నేతల బృందం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రమోద్ కుమార్ ను కలిసింది. ఈ సందర్భంగా మాట్లాడిన చేవెళ్ల మహేందర్.... శంషాబాద్ లో నేషనల్ హైవే తో పాటు విమానాశ్రయానికి వెళ్ళే రోడ్డు మార్గం ఉండడంవల్ల ట్రాఫిక్ సమస్య తలనొప్పిగా మారిందని గుర్తు చేశారు. ప్రధానంగా శంషాబాద్ లో చాలామంది ట్రాఫిక్ పోలీసులు కేవలం వాహనాలకు చాలానాలు విధించడంపైనే దృష్టి సారిస్తున్నారని దీనివల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మహేందర్ సీఐ ప్రమోద్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రధాన కూడళ్ల వద్ద ట్రాఫిక్ ను నియంత్రించాల్సిన ట్రాఫిక్ పోలీసులు.... కేవలం మొబైల్ ఫోన్ల తో ఫోటోలు కొడుతూ ట్రాఫిక్ చలానాలు విధించడం పై ఉత్సాహం చూపిస్తున్నారని మహేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం ట్రాఫిక్ చలానాలపై దృష్టి పెడుతూ ట్రాఫిక్ సమస్యలను పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఈ మేరకు సీఐ ప్రమోద్ కుమార్ కు లిఖితపూర్వకంగా వినతిపత్రం సమర్పించారు. దీనికి స్పందించిన సీఐ ప్రమోద్ కుమార్... ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు కోనమొల్ల దేవేందర్, మునగాల రాజిరెడ్డి, మహిపాల్ రెడ్డి, వంశీ యాదవ్ తదితర నేతలు పాల్గొన్నారు.

# శ్రీ నృసింహ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహణ





వలిగొండ, ఏప్రిల్ 30:( నగర నిజం)యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం వెంకటాపురం గ్రామంలోని శ్రీమత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో శ్రీ నృసింహ జయంతి ఉత్సవాలు గురువారం అత్యంత భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహించబడినవి.దశావతారాలలో విశిష్ట స్థానమున్న శ్రీ నృసింహ స్వామి అవతారాన్ని పురస్కరించుకుని, వైశాఖ శుద్ధ చతుర్దశి, స్వాతి నక్షత్రం సందర్భంగా ఈ మహోత్సవాలు ఘనంగా జరిగాయి. ఉదయం 8.30 గంటలకు స్వామివారికి 108 కలశాలతో మహాభిషేకం నిర్వహించగా, అనంతరం ఉదయం 10.00 గంటలకు కళ్యాణ మహోత్సవం భక్తులను ఆకట్టుకుంది. 11.30 గంటలకు లక్ష పుష్పార్చన ఘనంగా నిర్వహించబడింది.ఈ సందర్భంగా ఆలయంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొని, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి దివ్య దర్శనం పొందారు. అనంతరం భక్తులందరికీ అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వాహక అధికారి సల్వాది మోహన్ బాబు, వెంకటాపురం గ్రామ సర్పంచ్ కలమ్మ యాదయ్య, వార్డ్ సభ్యుడు మహేష్, గ్రామ సెక్రటరీతో పాటు భక్తులు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి ఆశీస్సులతో గ్రామం సుభిక్షంగా ఉండాలని భక్తులు ఆకాంక్షించారు.

# కొత్త రఘు గౌడ్‌ను కలిసిన ప్రజ్ఞాపూర్ గ్రామ నాయకులు



**గజ్వేల్ ప్రజ్ఞాపూర్, ఏప్రిల్ 30,(నగర నిజం): మణికొండ లక్ష్మి కాంతారావు కుమారుడు రమేష్ బాబు కుమార్తె వివాహంలో కొత్త రఘు గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ప్రజ్ఞాపూర్ గ్రామ నాయకులు. ఈ కార్యక్రమంలో మణికొండ సతీష్ బాబు,గజ్వేల్ సాయిలు, దుర్గి చెక్పోస్ట్ రాజు, సోమ్ యాదగిరి, డాకని శంకర్, తదితరులు పాల్గొన్నారు**

# మణికొండ వారి వివాహంలో సతీష్ బాబును కలిసిన ప్రజ్ఞాపూర్ గ్రామ నాయకులు



గజ్వేల్ ప్రజ్ఞాపూర్, ఏప్రిల్ 30,(నగర నిజం): మణికొండ లక్ష్మి కాంతారావు కుమారుడు రమేష్ బాబు కుమార్తె వివాహంలో మణికొండ సతీష్ బాబును ను మర్యాదపూర్వకంగా కలిసిన ప్రజ్ఞాపూర్ గ్రామ నాయకులు. ఈ కార్యక్రమంలో టింకు, చింటూ,గజ్వేల్ సాయిలు, దుర్గి చెక్పోస్ట్ రాజు, సోమ్ యాదగిరి, డాకని శంకర్, తదితరులు పాల్గొన్నారు

# వికసించిన కందనెల్లి విద్యా కుసుమం

**ఎం.జె.పి. పాఠశాల టాపర్ గా నవ్యశ్రీ**

**మొత్తం 75 మంది పరీక్ష రాయగా 72 మంది ఉత్తీర్ణత**



**నగర నిజం తాండూరు ప్రతినిధి ఏప్రిల్ 30:వికారాబాద్ జిల్లా తాండూర్ మహాత్మా జ్యోతిబా పూలే బాలికల పాఠశాల విద్యార్థి నవ్య శ్రీ పదవ తరగతి లో 539 (600) మార్కులు సాధించి పాఠశాల టాపర్ గా నిలిచారు.ఈ సందర్భంగా ఇన్చార్జి ప్రిన్సిపల్ రూపా రాణి, ఉపాధ్యాయుల బృందం నవ్యశ్రీని అభినందించారు. పదో తరగతిలో 2025-26 సంవత్సరానికి గాను 75 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయగా 72 మంది ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. నవ్యశ్రీ స్కూల్ టాపర్గా నిలువగా అశ్విత (527) ,నందిని (522) మార్కులు సాధించినట్లు తెలిపారు.పెద్దముల్ మండలం కందనెల్లికి చెందిన బింగి వెంకట్ కూతురు నవ్యశ్రీ పాఠశాలలోనే అత్యధిక మార్కులు సాధించడం పట్ల గ్రామ పెద్దలు యువకులు అభినందనలు తెలిపారు.**

# తాండూర్ లో వివాహ వేడుకకు హాజరైన సిపిఐ పార్టీ మాజీ పార్లమెంట్ సభ్యుడు సయ్యద్ అజీజ్ పాషా హాజర్



నగర నిజం తాండూర్ ప్రతినిధి ఏప్రిల్ 30:వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణంలోని కింగ్స్ గార్డెన్ ఫంక్షన్ లో జరిగిన వివాహ వేడుకకు సిపిఐ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీ రాజ్యసభ సభ్యుడు సయ్యద్ అజీజ్ పాషా హాజరయ్యారు.ఆయన రాకతో వేడుకకు మరింత ఉత్సాహం గౌరవం చేరింది.ఈ సందర్భంగా రాజకీయ, సామాజిక ప్రముఖులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆనందకర వాతావరణంలో జరిగిన ఈ వేడుకలో అతిథులు వరుడు--వధువులను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.ముఖ్యుల హాజరు:సిపిఐ తాండూర్ టౌన్ కార్యదర్శి మొహమ్మద్ మునీర్ అహ్మద్, వార్డు నంబర్ 18 కౌన్సిలర్ మొహమ్మద్ ముయీజ్ ఖాన్, జిలానీ పాషా, నబీ సాబిర్ తదితరులు పాల్గొని సయ్యద్ అజీజ్ పాషాతో భేటీ అయ్యి పలు అంశాలపై చర్చించారు.

# గోపాల్ బాగున్నావా.... సీఎం రేవంత్ రెడ్డి

**బీజేపీ నేత బుక్క వేణుగోపాల్ ను ఆత్మీయంగా పలకరించిన సీఎం రేవంత్ రెడ్డి**
**బీజేపీ నేత తల్లోజు ఆచారి కుమారుడి వివాహ వేడుకలో ఆసక్తికర సన్నివేశం**
**సెక్యూరిటీని పక్కకు నెట్టి బుక్క వేణుగోపాల్ భుజంపై చేయి వేసి దగ్గరకు లాక్కున్న సీఎం రేవంత్ రెడ్డి**





రాజేంద్రనగర్, ఏప్రిల్ 30(నగరనిజం ప్రతినిధి)భారతీయ జనతా పార్టీ సీనియర్ నేత తల్లోజు ఆచారి కుమారుడి వివాహ వేడుకలో ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. వివాహ వేడుకలో పాల్గొనేందుకు వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి....బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బుక్క వేణుగోపాల్ ను చూడగానే సెక్యూరిటీని పక్కకు తప్పించి అక్కున చేర్చుకున్నారు. దగ్గరకు లాక్కొని ఆత్మీయంగా పలకరించారు. ఈ సన్నివేశం అందరి దృష్టిని ఆకర్షించింది. భారతీయ జనతా పార్టీ సీనియర్ నేత, జాతీయ బీసీ కమీషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి కుమారుడి వివాహ వేడుక గురువారం నాడు రంగారెడ్డి జిల్లా మన్నెగూడ సమీపం లోని బీఎంఆర్ సార్థ తో కన్వెన్షన్ లో ఘనంగా జరిగింది. రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ మండలం నర్కూడ గ్రామాలకు చెందిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నేత బుక్క వేణుగోపాల్ కూడా ఈ వివాహ వేడుకలో పాల్గొన్నారు. అయితే తల్లోజు ఆచారి కుమారుడి వివాహ వేడుకకు సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు.అయితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాక సమయంలో బీఎంఆర్ సార్థకన్వెన్షన్ లో పోలీసులు గట్టి భద్రతా చర్యలు చేపట్టారు. వధూవరులను ఆశీర్వదించడానికి గాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్టేజీ పైకి వెళ్తున్న సమయంలో పోలీసులు భద్రతా వలయంగా ఏర్పడ్డారు. అయితే అదే సమయంలో అక్కడ దూరంగా కనిపించిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నేత, ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బుక్క వేణుగోపాల్ ను గమనించిన సీఎం రేవంత్ రెడ్డి.... సెక్యూరిటీని పక్కకు తప్పించి బుక్క వేణుగోపాల్ భుజంపై చేయి వేసి దగ్గరకు తీసుకున్నారు.చేతిలో చేయి వేసి ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా బుక్క వేణుగోపాల్ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు సీఎం రేవంత్ రెడ్డి. ఈ దృశ్యం అందరినీ ఆకర్షించింది. బుక్క వేణుగోపాల్ గతంలో తెలుగుదేశం పార్టీలో ఉన్న సమయంలో రేవంత్ రెడ్డి తో ఆయనకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే తల్లోజు ఆచారి కుమారుడి వివాహ వేడుకలో కనిపించిన బుక్క వేణుగోపాల్ ను సీఎం రేవంత్ రెడ్డి ఆప్యాయంగా దగ్గరకు తీసుకొని పలకరించడం విశేషం.

# జూనియర్ అసిస్టెంట్ ఎం. శంకర్‌కు ఘన సన్మానం



రంగారెడ్డి, ఏప్రిల్ 30 (నగర నిజం) ఎం. శంకర్, జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా ప్రత్యేక సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌరవనీయులు టి.ఎల్. సంగీత (డిఆర్ఓ), సునీల్ ఎన్ (ఏఓ), నవీన్ (అకౌంటెంట్)తో పాటు ఇతర రెవెన్యూ సిబ్బంది మరియు నాల్గవ తరగతి ఉద్యోగులు పాల్గొన్నారు. సభలో మాట్లాడిన అధికారులు, శంకర్ సేవలను కొనియాడుతూ ఆయన నిజాయితీ, కర్తవ్యనిబద్ధతకు ప్రశంసలు కురిపించారు. భవిష్యత్తులో ఆయన్ను సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.




# చింతల్‌కుంటలో మిలిటరీ హోటల్ ఘన ప్రారంభం



ఎల్బీనగర్, ఏప్రిల్ 30 (నగర నిజం): మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని చింతల్‌కుంటలో నూతనంగా ఏర్పాటు చేసిన మిలిటరీ హోటల్‌ను ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్ కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, స్థానిక ప్రజలకు రుచికరమైన మరియు నాణ్యమైన ఆహారం అందించే ఇటువంటి హోటళ్ల ప్రారంభం ప్రాంతీయ అభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. యువ పారిశ్రామికవేత్తలు వ్యాపార రంగంలో ముందుకు రావడం ప్రోత్సాహకరమని తెలిపారు. హోటల్ నిర్వాహకులు సందీప్ రెడ్డి మాట్లాడుతూ, తక్కువ ధరలకు మంచి నాణ్యతతో భోజనం అందించడం తమ ప్రధాన లక్ష్యమని చెప్పారు. వినియోగదారుల విశ్వాసాన్ని నిలబెట్టుకునే విధంగా సేవలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సురేష్ యాదవ్, టీఆర్ఎస్ నాయకులు కొండా గిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# తల్లోజు ఆచారి కుమారుడు భరత్ నవ్యల వివాహ మహోత్సవంలో పాల్గొన్న నేతలు




ఎల్బీనగర్, ఏప్రిల్ 30 (నగర నిజం): మన్నెగూడలోని బి.ఏం.ఆర్ సార్థ కన్వెన్షన్‌లో జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి కుమారుడు భరత్--నవ్యల వివాహ మహోత్సవం ఘనంగా నిర్వహించబడింది. ఈ శుభవేడుకలో టీజేఎస్ పార్టీ స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ సత్తూరి పుష్పనీలా గౌడ్, మట్ట జయంతి గౌడ్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు పెద్ద సంఖ్యలో హాజరై వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. వివాహ వేడుక ఆనందోత్సాహాల మధ్య కొనసాగింది.

# వివేకానంద పార్క్ అభివృద్ధిపై ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పర్యటన

## వాకర్స్ అసోసియేషన్ సమస్యలపై హామీ



ఎల్.బి.నగర్, ఏప్రిల్ 30 (నగర నిజం): బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని ఎన్.జీ.ఓస్ కాలనీలో ఉన్న స్వామి వివేకానంద పార్క్‌ను ఈ రోజు ఉదయం 5.45 గంటలకు ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి సందర్శించారు. వాకర్స్ అసోసియేషన్ కమిటీ సభ్యుల విజ్ఞప్తి మేరకు పార్క్‌లో పర్యటించి, అక్కడి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు పార్క్ అభివృద్ధికి సంబంధించిన పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. యోగ షెడ్ నిర్మాణం, అసోసియేషన్ భవనానికి రంగులు వేయడం, టాయిలెట్ల మరమ్మతులు, మహిళల కోసం ప్రత్యేక టాయిలెట్లు, ఓవర్ హెడ్ ట్యాంక్ ఏర్పాటు, వాకింగ్ ట్రాక్ పునర్నిర్మాణం, ఓపెన్ జిమ్ మరమ్మతులు, మంచినీటి సదుపాయం, కొత్త బోర్ కనెక్షన్ వంటి అంశాలను కోరారు. అదేవిధంగా పార్కులో చెత్త పేరుకుపోవడం, కుక్కలు విపరీతంగా సంచరిస్తున్న సమస్యలను ప్రస్తావిస్తూ, పార్క్ చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని, బయట గోడలకు స్టిక్కర్లు అంటించకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, వాటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. టాయిలెట్స్, ఫెన్సింగ్, వాకింగ్ ట్రాక్, కొత్త బోర్ కనెక్షన్ తదితర అంశాలపై సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు ఇస్తామని తెలిపారు. అలాగే నూతన యోగ షెడ్డు నిర్మాణం కోసం కటికరెడ్డి అరవింద్ రెడ్డి ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి.ఎన్.రెడ్డి నగర్ భారస పార్టీ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి, మాధవరం నరసింహారావు, మనోజ్, భాస్కర్, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మంచిరెడ్డి వెంకట్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ జైపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జగన్ రెడ్డి, ఉపాధ్యక్షులు మోహన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, నారాయణ, జాయింట్ సెక్రటరీ రవీందర్ రెడ్డి, రవిశంకర్, వీరాస్వామి, ఆర్గనైజింగ్ సెక్రటరీ రామకృష్ణారెడ్డి, రామ్ రెడ్డి, అడ్వైజర్స్ మధుసూదన్ రెడ్డి, కృష్ణారెడ్డి, కార్యవర్గ సభ్యులు జంగారెడ్డి, జంగయ్య, సుధాకర్ రెడ్డి, సభ్యులు తిరుమల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

నగరనిజం


# అమాయకులకు నకిలీ ఐ ఫోన్లు విక్రయిస్తూ పోలీసులకు చిక్కి శ్రీకృష్ణ జన్మస్థానానికి

**శంషాబాద్ లో నకిలీ ఐఫోన్లను విక్రయిస్తున్న ముఠా గుట్టు రట్టు**

**ఉత్తర ప్రదేశ్ లోని ఘజియాబాద్ ప్రాంతానికి చెందిన ఆరుగురు సభ్యుల ముఠా అరెస్ట్**

**పరారీలో మరో ముగ్గురు నిందితులు**

**శంషాబాద్ విమానాశ్రయం మార్గంలో తిష్ట వేసి అమాయకులను బురిడీ కొట్టిస్తున్న కేటుగాళ్లు**

**నిందితుల ఆట కట్టించిన శంషాబాద్ ఆర్.జి.ఐ.ఏ క్రైమ్ పోలీసులకు శంషాబాద్ డీసీపీ రాజేష్ తో పాటు ఏసీపీ శ్రీకాంత్ గౌడ్ ప్రశంసలు**

**మీడియాకు వివరాలు వెల్లడించిన శంషాబాద్ ఏసీపీ శ్రీకాంత్ గౌడ్**





రాజేంద్రనగర్, ఏప్రిల్ 30(నగరనిజం ప్రతినిధి) శంషాబాద్ విమానాశ్రయం మార్గంలో తిష్ట వేసి అమాయకులకు నకిలీ ఐఫోన్లను అంటగడుతూ నిలువు దోపిడికి గురి చేస్తున్న ముఠా ఆట కట్టించారు శంషాబాద్ ఆర్జీఐఏ క్రైమ్ పోలీసులు. ఈ మేరకు ఉత్తరప్రదేశ్ రాష్ట్రం లోని ఘజియాబాద్ ప్రాంతానికి చెందిన ఆరుగురు సభ్యుల ముఠాను అరెస్టు చేసిన పోలీసులు.... వారి వద్ద నుండి నకిలీ ఐ ఫోన్లు, ఇతర నకిలీ ఎలక్ట్రానిక్ పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. మరోవైపు పరారీలో ఉన్న మరో ముగ్గురు నిందితుల కోసం ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపి కాలుస్తున్నట్లు శంషాబాద్ ఏసీపీ శ్రీకాంత్ గౌడ్ ప్రకటించారు. శంషాబాద్ ఏసీపీ శ్రీకాంత్ గౌడ్ కథనం ప్రకారం ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఉత్తరప్రదేశ్ రాష్ట్రం లోని ఘజియాబాద్ ప్రాంతానికి చెందిన నిందితులు మహమ్మద్ అనాస్(29), మహమ్మద్ ఫర్మాన్ (26), మహమ్మద్ జునైద్ (24), మహమ్మద్ అబ్దుల్ రెహమాన్ (26), మహమ్మద్ వసీం (41), మహమ్మద్ సోహిబ్ ఖురేషి (36) తో పాటు మరో ముగ్గురు నిందితులు బతుకుతెరువు కోసం గత కొన్నేళ్ల క్రితం హైదరాబాద్ కు వలస వచ్చారు. ఈ మేరకు హైదరాబాద్ లో చీరల వ్యాపారం చేస్తూనే నకిలీ ఐ ఫోన్ల తో పాటు నకిలీ యాపిల్ ఫోన్లు, ఇతర నకిలీ ఎలక్ట్రానిక్ వస్తువులను అమ్మి సొమ్ము చేసుకునేందుకు పథకం రచించారు. ఈ మేరకు ఆన్లైన్ ద్వారా ఢిల్లీ, యూపీ ప్రాంతాల నుండి నకిలీ ఐ ఫోన్లు, యాపిల్ ఫోన్ల తో పాటు హెడ్ ఫోన్లు, చేతి గడియారాలను హైదరాబాద్ కు దిగుమతి చేసుకొని అమాయకులకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. ఈ క్రమంలో గత కొన్ని రోజులుగా హైదరాబాద్ శివారులోని శంషాబాద్ విమానాశ్రయం మార్గంలో తిష్ట వేస్తున్న ఈ ముఠా..... తక్కువ ధరకే ఐ ఫోన్లు, యాపిల్ ఫోన్లు అంటూ అమాయకులను బురిడీ కొట్టించి అమ్మకాలు కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో వీరి మాటలు నమ్మి నిజమైన ఐ ఫోన్లు, యాపిల్ ఫోన్లు అని కొనుగోలు చేసిన కొందరు స్థానికులు తీరా వాటిని ఓపెన్ చేసి చూడడంతో అవి నకిలీవని తేలడంతో తెల్ల ముఖం వేశారు. దీంతో తాము మోసపోయామని ఆలస్యంగా గ్రహించిన పలువురు బాధితులు లబోదిబోమంటూ శంషాబాద్ ఆర్ జి ఐ ఏ పోలీసుల ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు శంషాబాద్ జోన్ డీసీపీ రాజేష్ ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపి నిందితుల ఆట కట్టించాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలో శంషాబాద్ ఏసీపీ శ్రీకాంత్ గౌడ్ పర్యవేక్షణలో క్రైమ్ ఇన్స్పెక్టర్ పవన్ కుమార్, ఆర్ జి ఐ ఏ ఇన్స్పెక్టర్ సంజీవ ఆధ్వర్యంలో రంగంలోకి దిగిన ప్రత్యేక బృందాలు శంషాబాద్ విమానాశ్రయం మార్గంలో అనుమానాస్పదంగా సంచరిస్తున్న పలువురిని అదుపులోకి తీసుకొని విచారించారు. దీంతో నిందితుల నకిలీ ఫోన్ల అమ్మకాల గుట్టు రట్టయింది. ఈ మేరకు ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని ఘజియాబాద్ ప్రాంతానికి చెందిన నిందితులు మహమ్మద్ అనాస్(29), మహమ్మద్ ఫర్మాన్ (26), మహమ్మద్ జునైద్ (24), మహమ్మద్ అబ్దుల్ రెహమాన్ (26), మహమ్మద్ వసీం (41), మహమ్మద్ సోహిబ్ ఖురేషి (36) అనే ఆరుగురు నిందితులను అరెస్టు చేసినట్లు శంషాబాద్ ఏసీపీ శ్రీకాంత్ గౌడ్ ప్రకటించారు. నిందితుల వద్ద నుండి పలు నకిలీ ఐ ఫోన్లు, యాపిల్ ఫోన్ల తో పాటు హెడ్ ఫోన్లు, చేతి గడియారాలను, రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన వివరించారు. మరోవైపు పరారీలో ఉన్న ధనీష్ అహ్మద్, మహమ్మద్ షకీబ్, రవి కమలేష్ గుప్తా అనే ముగ్గురు నిందితుల కోసం గాలిస్తున్నట్లు ఏసీపీ శ్రీకాంత్ గౌడ్ మీడియాకు వివరించారు. చాకచక్యంగా వ్యవహరించి నిందితుల ఆట కట్టించిన శంషాబాద్ ఆర్.జి.ఐ.ఏ క్రైమ్ టీం మరియు ఆర్.జి.ఐ.ఏ పోలీసులను శ్రీకాంత్ గౌడ్ అభినందించారు. ఈ మేరకు క్రైమ్ ఇన్స్పెక్టర్ పవన్ కుమార్, ఆర్జీఐఏ ఇన్స్పెక్టర్ సంజీవ తో పాటు ఇతర పోలీసు బృందానికి రివార్డులు అందజేశారు. మరోవైపు తక్కువ ధరకే ఐ ఫోన్లు, ఆపిల్ ఫోన్లను విక్రయించే ముఠా పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని శంషాబాద్ ఏసీపీ శ్రీకాంత్ గౌడ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్జీఐఏ ఇన్స్పెక్టర్ సంజీవ, క్రైమ్ ఇన్స్పెక్టర్ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


## శ్రీశ్రీశ్రీ కొసగుండ్ల ఫణిగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో జరిగే జయంతి, కళ్యాణ మహోత్సవాన్ని విజయవంతం చేయండి



చైతన్యపురి/నగర నిజం : చైతన్యపురి పరిధి ఫణిగిరి లక్ష్మీ నగర్ స్వామి కాలనీ లో గల శ్రీశ్రీశ్రీ కొసగుండ్ల ఫణిగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో రెండు రోజులలో భాగంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి జయంతి, కళ్యాణ మహోత్సవం ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా దేవాలయ చైర్మన్ కుందుర్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఎంతో ఘనంగా శ్రీ లక్ష్మి నరసింహ స్వామి జయంతి వేడుకలు ఇందులో భాగంగా కళ్యాణం ఎంతో ఘనంగా నిర్వహిస్తామని అన్నారు. భక్తులు వివిధ ప్రాంతాల నుండి ఇక్కడికి విచ్చేస్తారని అన్నారు. వారికి తీర్థప్రసాద వితరణ వేలాది మందికి  భోజన సదుపాయం కల్పిస్తామని అన్నారు. ఈ ఆలయం 16 వందల చరిత్ర గల ఆలయమని ఎలాంటి కోరికలైన నెరవేరుతాయని తెలిపారు. ఈ రెండు రోజుల్లో భాగంగా జరిగే ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భక్తులు కాలనీవాసులు, ఇతర కాలనీవాసులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఇందులో వివిధ పార్టీ నాయకులు పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మోట మాణిక్ రావు, బి.సుధాకర్ గుప్తా, కే వెంకట్ స్వామి, ఆర్ నరేందర్ రెడ్డి, ఎం శ్రీనివాస్ రెడ్డి, టి శ్రీనివాస్ యాదవ్, ఏం రాజు గుప్తా, ఎం రవి కుమార్, తడిగే అశోక్, డి. గోవర్ధన్, శ్రావణ్ రెడ్డి, ప్రెసిడెంట్ అజయ్ కుమార్, జనరల్ సెక్రెటరీ కనకరాజు, శ్రీహరి అంజయ్య, నాగేందర్, తాటికొండ శ్రీనివాస్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అబ్దుల్లాపూర్ మెట్‌లో శ్రీలక్ష్మీనరసింహస్వామి

## ఘనంగా కల్యాణ మహోత్సవం

అబ్దుల్లాపూర్ మెట్, 30 ఏప్రిల్ (నగర నిజం) : అబ్దుల్లాపూర్ మెట్ గ్రామంలోని బీసీ కాలనీలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి అండాలమ్మ దేవస్థానం ఆధ్వర్యంలో  గురువారం నాడు స్వామివారి కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం పూటనే సుప్రభాత సేవతో ప్రారంభమైన కార్యక్రమాలు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు, వేదమంత్రాల నడుమ కొనసాగాయి. ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయి ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.కల్యాణ మహోత్సవం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అలంకరణలు చేసి, పండితుల ఆధ్వర్యంలో సంప్రదాయ పద్ధతుల్లో కళ్యాణం నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేయడంతో పాటు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి వందలాది మందికి భోజన సదుపాయం కల్పించారు. గ్రామస్థులు స్వచ్ఛందంగా సేవలు అందిస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనాల కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామిరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అభిషేక్ రెడ్డి, ఇబ్రహీంపట్నం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ క్యామ మల్లేష్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని, ఆలయాలు గ్రామ అభివృద్ధికి కేంద్రాలుగా నిలుస్తాయని పేర్కొన్నారు. భక్తులు విశ్వాసంతో పాల్గొనడం ఆనందకరమని తెలిపారు.ఆలయ నిర్మాణ దాతలు కమిటీ సభ్యులు మాచగోని నరసమ్మ, ప్రమీల, రంగయ్య ముదిరాజ్, మాచగోని కుటుంబ సభ్యులు మాట్లాడుతూ.. గ్రామ ప్రజల సహకారంతో ఆలయ నిర్మాణం చేపట్టి, మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించగలిగామని చెప్పారు. భవిష్యత్తులో కూడా ఆలయ అభివృద్ధికి మరింత కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బుర్ర రేఖా మహేందర్ గౌడ్, మాజీ జెడ్పిటిసి బింగి దేవదాస్ గౌడ్, మాజీ ఎంపీటీసీ తాటిపల్లి సౌమ్య రమేష్ గౌడ్, అబ్దుల్లాపూర్ మెట్ సర్పంచ్ మందుగల విజయ శ్రీశైలం గౌడ్, బాటసింగారం రైతు సేవా సహకార సంఘం చైర్మన్ కొత్తపల్లి జైపాల్ రెడ్డి, మహేష్ డైరీ ఫామ్ ప్రొపైటర్ మహేందర్ ముదిరాజ్, మండల అధికారులు, ఉపసర్పంచ్, వార్డ్ సభ్యులు, మాజీ ఉపసర్పంచులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.అలాగే అన్నదాతలు కొండ రజనీకాంత్, నాగలక్ష్మి దంపతులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు భారీ సంఖ్యలో హాజరై స్వామివారి ఆశీస్సులు పొందారు. మొత్తం కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య విజయవంతంగా ముగిసింది.






నగరనిజం

1 శుక్రవారం,మే,2026

# సూరత్ పీఠంపై

## తెలుగు తేజం





సూరత్, 30 ఏప్రిల్ (నగర నిజం) : గుజరాత్ రాష్ట్రంలోని సూరత్ మహానగర మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో వార్డు నంబర్ 25 నుండి ఎనగందుల కవిత ఘన విజయం సాధించడం తెలుగు ప్రజల్లో ఆనందాన్ని నింపింది. పరాయి గడ్డపై ప్రాంతీయ భేదాలను అధిగమించి వరుసగా రెండోసారి ప్రజాదరణ పొందడం ఆమె నాయకత్వానికి నిదర్శనంగా నిలిచింది. ఈ విజయంపై పద్మశాలి యువజన సంఘం నాయకుడు బొద్దుల రంజిత్ కుమార్ నేత హర్షం వ్యక్తం చేస్తూ కవిత విజయప్రస్థానాన్ని ప్రశంసించారు. ఈ గెలుపు కేవలం సంఖ్యాపరమైనది కాదని, ప్రజలు ఆమె నాయకత్వంపై ఉంచిన విశ్వాసానికి ప్రతీక అని పేర్కొన్నారు.తెలంగాణ నుండి వలస వెళ్లి సూరత్‌లో స్థిరపడిన వేలాది మంది కార్మికులు, సామాన్యులకు కవిత అండగా నిలుస్తున్న తీరు అభినందనీయమని తెలిపారు. ప్రజల సమస్యలను అర్థం చేసుకుని వారికి ధైర్యంగా నిలవడం నాయకత్వ లక్షణమని ఈ విజయం నిరూపించిందని చెప్పారు.మహిళా సాధికారతకు దోహదపడే విధంగా మరింత మంది మహిళలను చైతన్యవంతులను చేయాల్సిన బాధ్యత కవితపై ఉందని సూచించారు. సేవా దృక్పథంతో ముందుకు సాగుతూ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.పరాయి గడ్డపై తెలుగు మహిళ సాధించిన ఈ విజయం పద్మశాలి వర్గానికే కాకుండా తెలుగు ప్రజలందరికీ గర్వకారణంగా నిలుస్తోంది.

# లక్ష్మీనారాయణ ప్రమాణ స్వీకారానికి ఆర్యవైశ్యులు పెద్దఎత్తున తరలిరావాలి



సరూర్ నగర్, 30 ఏప్రిల్ (నగర నిజం) :తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్ష పదవికి అమరవాది లక్ష్మీనారాయణ ప్రమాణ స్వీకార కార్యక్రమం మే 2న హస్తినాపురంలోని బీఎస్ఆర్ కన్వెన్షన్‌లో నిర్వహించనున్నట్లు రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రజా సంబంధాల అధికారి పాపిశెట్టి పురుషోత్తం గుప్త తెలిపారు.శనివారం ఉదయం 10:30 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా ఆర్యవైశ్యులు పెద్దఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి రాష్ట్రంలోని ఆర్యవైశ్య ప్రముఖులు ముఖ్య అతిథులుగా హాజరవుతున్న నేపథ్యంలో పాల్గొనేవారి సంఖ్య అధికంగా ఉండే అవకాశముందని పేర్కొన్నారు.వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకుని కార్యక్రమానికి హాజరయ్యే వారికి ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి అందరూ సహకరించాలని కోరారు